మట్టిమేధావి పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న ఎంపీ తిరుమావలవన్, కంచె ఐలయ్య తదితరులు

కొల్లూరి ఆలోచనలు స్ఫూర్తిదాయకం

రామచంద్రాపురం, ఆగస్టు 3: ట్రేడ్ యూనియన్ నాయకుడు కొల్లూరి సత్తయ్య ఆలోచనలు స్ఫూర్తిదాయకమని వీకేసీ పార్టీ జాతీయ అధ్యక్షుడు, ఎంపీ తిరుమావలవన్, రిటైర్డ్ ప్రొఫెసర్ షెఫర్డ్ కంచె ఐలయ్య అన్నారు. భెల్ పరిశ్రమలో ఉద్యోగ విరమణ పొందిన ట్రేడ్ యూనియన్ నాయకుడు కొల్లూరి సత్తయ్య ఉద్యోగ వివరణ సభ తెల్లాపూర్‌లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన వీరు సావిత్రిబాయి పూలే, జ్యోతిరావు పూలే, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రూ.10 జీతంతో ప్రారంభమైన సత్తయ్య ప్రస్థానం నేడు ఎంతో మందికి భరోసా కల్పించే స్థాయికి ఎదగారన్నారు. రిటైర్డ్ ప్రొఫెసర్ ఐలయ్య మాట్లాడుతూ కార్మిక నాయకుడిగా, రైతుగా మాత్రమే కాకుండా ఆస్క్ ఎడ్యుకేషనల్ సొసైటీని స్థాపించి వివిధ రాష్ట్రాలకు చెందిన ఎంతో మంది పేద విద్యార్థులకు ఉచిత కోచింగ్ ఇస్తున్నట్లు తెలిపారు. అనంతరం కొల్లూరి సత్తయ్య జీవితచరిత్రపై పసునూరి రవీందర్ రాసిన 'మట్టి మేధావి' పుస్తకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ భరత్‌కుమార్, కొల్లూరి సత్తయ్య సతీమణి అమృత, తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి

ఎంపీ రఘునందన్‌రావు

మాట్లాడుతున్న ఎంపీ రఘునందన్‌రావు

రామచంద్రాపురం, ఆగస్టు 3: తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలో నెలకొన్న సమస్యలపై అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, మున్సిపల్ కమిషనర్ సంగారెడ్డిలతో కలిసి తెల్లాపూర్ మున్సిపల్ కార్యాలయంలో శనివారం ఎంపీ రఘునందన్‌రావు సమీక్ష నిర్వహించారు. ఎంపీ ఎన్నికల సమయంలో నైబర్ హుడ్ అసోసియేషన్ వారు రఘునందన్‌రావు దృష్టికి తీసుకువచ్చిన పలు సమస్యలపై అధికారులతో చర్చించారు. రేడియల్ రోడ్డు ఎక్స్‌టెన్షన్ పనులు మధ్యలో నిలిచిపోవడంతో సంబంధించిన అధికారులతో ఫోన్‌లో మాట్లాడి పనులు పూర్తిచేయాలని ఆదేశించారు. తెల్లాపూర్‌లో 30 బెడ్ల దవాఖాన, పోస్టాఫీస్, విద్యుత్ సబ్‌స్టేషన్లు ఏర్పాటు చేయించేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఆర్‌అండ్‌బీ సెక్రటరీ హరిచందన, మున్సిపల్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ దానకిశోర్‌ను కలిసి సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం ఇచ్చారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షురాలు గోదావరి, కౌన్సిలర్ శంషాబాద్‌రాజు, టీనా అధ్యక్షుడు రమణ పాల్గొన్నారు.

క్రీడా పాఠశాలకు దేవాన్ష్

కోహీర్, ఆగస్టు 3: మండలంలోని గొటిగార్‌పల్లి సమీపంలోని సేడియగుట్ట తండాకు చెందిన దేవాన్ష్ హకీంపేటలోని తూంకుంట క్రీడా పాఠశాలకు ఎంపికయ్యాడు. జహీరాబాద్ పట్టణంలోని బ్రిలియంట్ పాఠశాలో మూడో తరగతి వరకు అభ్యసించాడు. నాలుగో తరగతి చదువుతూ జూన్ 27నుంచి 30వ తేదీ వరకు నిర్వహించిన మండల, జిల్లా స్థాయి క్రీడల్లో మొదటి స్థానంలో నిలిచాడు. రాష్ట్ర స్థాయిలో గత నెల 8వ తేదీ నుంచి 12వ తేదీ వరకు నిర్వహించిన క్రీడల్లో ఫోర్త్ జోన్‌లో ప్రథమ స్థానం సాధించాడు. సోమవారం హకీంపేటలోని క్రీడా పాఠశాల్లో చేరనున్నాడు. తల్లిదండ్రులు వినీత జాదవ్, ప్రకాశ్ జాదవ్‌ల మొదటి కుమారుడు. తండ్రి ప్రకాశ్ జాదవ్ కంకోల్‌లోని వాక్సన్ యూనివర్సిటీలో వార్డెన్‌గా చేస్తున్నాడు. భవిష్యత్‌లో తన కుమారుడిని అథ్లెటిక్స్, ఒలింపిక్స్ గేమ్స్‌లో చూడాలన్నదే తన చిరకాల వాంఛ అన్నారు.

మహిళల భద్రతకే 'మిషన్ శక్తి'

మాట్లాడుతున్న బీడబ్ల్యూవో లలితాకుమారి, డీఎల్‌పీవో అమృత

గుమ్మడిదల, ఆగస్టు 3: మహిళల భద్రతే లక్ష్యంగా మిషన్ శక్తి పథకం ద్వారా గ్రామాల్లో అవగాహన కల్పిస్తున్నామని బీడబ్ల్యూవో, డీఎల్‌పీవో అన్నారు. శనివారం మండల కేంద్రంలోని రైతువేదికలో మిషన్ శక్తి పథకంపై అంగన్‌వాడీ, ఆశ వర్కర్లు, ఉద్యోగులు, యువకులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీడబ్ల్యూవో లలితాకుమారి, డీఎల్పీవో అమృత, అదనపు డీఆర్డీఏ డీఆర్‌డీవో జంగారెడ్డి, ఎంపీడీవో ఉమాదేవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మిషన్ శక్తి ద్వారా మహిళల భద్రత, సాధికారత కోసం ప్రజలను చైతన్యవంతులను చేసేవిధంగా వంద రోజుల ప్రణాళికతో ప్రతి గ్రామంలో అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. బాలల హక్కులు, న్యాయచట్టాలు, విజ్ఞానం, సైబర్ క్రైమ్, ఆన్‌లైన్ సేఫ్టీ తదితర అంశాలపై అవగాహన కల్పిచనున్నట్లు పేర్కొన్నారు. అనంతరం తల్లి పాల వారోత్సవాలో పాల్గొని తల్లి పాల విశిష్టత గురించి వివరించారు. కార్యక్రమంలో ఎస్సై మహేశ్వర్‌రెడ్డి, సీడీపీవో జైరాం, ఐకేపీఏపీఎం శివకుమార్, సీడీపీవో సూపర్‌వైజర్ కవిత, మండల సమాఖ్య అధ్యక్షురాలు అనురాధ, గుమ్మడిదల జీపీ ఈవో ప్రభాకర్ పాల్గొన్నారు.

నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం కార్యవర్గం ఎన్నిక

కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం ఇస్తున్న నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం నాయకులు

సంగారెడ్డి కలెక్టరేట్, ఆగస్టు 3: తెలంగాణ నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం నూతన కార్యవర్గం శనివారం సంగారెడ్డిలో ఎన్నికైంది. జిల్లా అధ్యక్షుడిగా శేషనాయక్, కార్యదర్శిగా దిలీప్‌కుమార్, కోశాధికారిగా రాములు, ఇతర సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం కలెక్టరేట్‌లో కలెక్టర్ వల్లూరు క్రాంతిని మర్యాదపూర్వకంగా కలిశారు. కలెక్టర్‌కు ప్రొసీడింగ్ కాపీ అందజేసి పుష్పగుచ్ఛం, శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సంఘం నాయకులు ఎండీ అఫ్సర్, ఎండీ సాజిద్, ఎండీ ఫరీద్, దిలీప్‌కుమార్, శ్రవణ్‌కుమార్, బీరయ్య, రాములు, సందీప్, భవ్య, భాస్కర్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

వేర్వేరు ఘటనల్లో ఇద్దరు మృతి

రోడ్డు ప్రమాదంలో ఒకరు..
భవనం పైనుంచి పడి మరొకరు

చౌటకూర్, ఆగస్టు 3: మండలంలోని శివంపేట వద్ద సంగారెడ్డి-నాందేడ్, అకోలా 161 జాతీయ రహదారిపై శనివారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో మతిస్థిమితంలేని వ్యక్తి మృతి చెందాడు. పుల్కల్ ఎస్ఐ పాటిల్ క్రాంతికుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. స్థానికంగా ఉంటున్న మతిస్థిమితం లేని వ్యక్తి రోడ్డుపై వెళ్తుండగా గుర్తు తెలియని వాహనం ఢీకొట్టిన ఘటనలో అక్కడికక్కడే మృతి చెందారు. మృతదేహాన్ని ఎవరూ గమనించకపోవడంతో ఆ మృతదేహంపై నుంచి పలు వాహనాలు వెళ్లడంతో గుర్తు పట్టలేనంతగా మారింది. విషయం తెలుసుకున్న ఎన్‌హెచ్ఏఐ అంబులెన్సు సిబ్బంది మృతదేహాన్ని సంగారెడ్డి దవాఖాన పోస్టుమార్టం గదిలో భద్రపర్చారు.

భవనం పైనుంచి పడి మరొకరు

చౌటకూర్‌లో భవన నిర్మాణ పనులు చేస్తున్న క్రమంలో మేస్త్రీలు అదుపుతప్పి రెండో అంతస్తు పైనుంచి కింద పడగా, ఒకరు అక్కడికక్కడే మృతి చెందారు. మరొకరికి తీవ్ర గాయాలయ్యాయి. ఆంధ్రప్రదేశ్‌లోని ప్రకాశం జిల్లా పొదిలి మండలానికి చెందిన వరికుంట్ల శ్యాంబాబు(35), కొమ్ము బోస్ (30) చౌటకూర్‌లో పార్కల రాంరెడ్డి ఇంటి నిర్మాణ పనులు చేపడుతున్నారు. నిర్మాణ పనులు పొందిన జయరాం అనే మేస్త్రీ వద్ద వీరు పని చేస్తున్నారు. ఎప్పటిలాగే శనివారం ఉదయం పనులకు వెళ్లి రెండో అంతస్తు పైకి ఎక్కి గోడపై నిలబడి ప్లాస్టరింగ్ పనులు చేస్తున్నారు. ఈ క్రమంలో అదుపుతప్పి కింద పడటంతో వరికుంట్ల శ్యాంబాబు తలకు బలమైన గాయాలు తగలడంతో చికిత్స నిమిత్తం సంగారెడ్డి దవాఖానకు తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు. ఇదే ఘటనలో కొమ్ము బోస్ కాలు, చేతులకు తీవ్రగాయాలు కావడంతో ఓ ప్రైవేట్ దవాఖానలో చికిత్స పొందుతున్నాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం గదిలో భద్రపర్చారు. ఈ మేరకు పుల్కల్ ఎస్ఐ పాటిల్ క్రాంతికుమార్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

ప్రతి రైతుకూ రుణమాఫీ చేయాలి

మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

నారాయణఖేడ్, ఆగస్టు 3: అనేక ఆంక్షలు పెట్టి అరకొరగా రుణమాఫీ చేసి సంబురాలు చేసుకోవడం కాదని, ప్రభుత్వానికి, స్థానిక ఎమ్మెల్యేకు రైతులపై చిత్తశుద్ధి ఉంటే ప్రతి రైతుకు రుణమాఫీ చేయాలని మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి డిమాండ్ చేశారు. శనివారం నారాయణఖేడ్‌లోని బీఆర్ఎస్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. రూ.2 లక్షల పంట రుణమాఫీ విషయంలో రేషన్ కార్డు నిబంధన విధించడంతో ఎంతో మంది రుణమాఫీకి దూరమవుతున్నారన్నారు. చెరుకు రైతులకు సంబంధించి రుణమాఫీ మొత్తాన్ని చక్కెర కర్మాగారాలకు కాకుండా రైతుల ఖాతాల్లో జమచేయాలని కోరారు. ప్రభుత్వం ఆంక్షలతో కేవలం 20 శాతం మందికి మాత్రమే రుణమాఫీ జరిగిందన్నారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో రెండుసార్లు రైతు రుణమాఫీ చేసి ప్రతి రైతును ఆదుకున్నట్లు తెలిపారు. ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే సంజీవ్‌రెడ్డి చొరవ చూపి తనను గెలిపించిన ప్రజలకు న్యాయం చేయాలని సూచించారు. సమావేశంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు నగేశ్, మాజీ ఎంపీపీలు మహిపాల్‌రెడ్డి, జంగం శ్రీనివాస్, మాజీ ఎంపీపీ ఉపాధ్యక్షుడు సాయిరెడ్డి, నాయకులు నవాబ్, అభిషేక్ శెట్కార్, ముజామిల్, ఎం.ఏ.నజీబ్, మల్‌గొండ ఉన్నారు.

కార్యకర్తల పుష్పాభిషేకం

తన కష్టసుఖాల్లో అండగా నిలిచిన కార్యకర్తలకు, తనను రెండుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నుకున్న నియోజకవర్గ ప్రజలకు ఎల్లప్పుడు రుణపడి ఉంటానని మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి అన్నారు. అమెరికా పర్యటన ముగించుకొని నారాయణఖేడ్‌కు వచ్చిన మాజీ ఎమ్మెల్యేను బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పుష్పాభిషేకం చేశారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

నారాయణఖేడ్/కల్హేర్, ఆగస్టు 3: నారాయణఖేడ్ మున్సిపాలిటీ పరిధిలోని మంగల్‌పేట్, మండల పరిధిలోని ర్యాకల్, కల్హేర్ మండలం క్రిష్ణాపూర్, నిజాంపేట్ మండలం జమ్మికుంట గ్రామాలకు చెందిన పలువురు లబ్ధిదారులకు శనివారం మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి సీఎం సహాయనిధి చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ పథకం వర్తించని పరిస్థితుల్లో ప్రైవేట్ దవాఖానల్లో చికిత్స పొందిన నిరుపేదలకు సీఎం సహాయనిధి ద్వారా చెక్కులు మంజూరయ్యాయని తెలిపారు.

కార్యకర్త కుటుంబానికి పరామర్శ

సిర్గాపూర్, ఆగస్టు 3: మండల కేంద్రానికి చెందిన ఎస్సీ సెల్ అధ్యక్షుడు సాయిలు కుమారుడు వినయ్‌కుమార్ ఇటీవల మరణించాడు. విషయం తెలుసుకున్న నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి శనివారం సిర్గాపూర్ వచ్చి వినయ్ చిత్రపటానికి పూలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆ కుటుంబానికి సంతాపం ప్రకటించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సంజీవరావు, మాజీ ఎంపీపీ మహిపాల్‌రెడ్డి, నాయకులు యాదవరావుపాటిల్, సాయాగౌడ్, అంజాగౌడ్, పార్టీ సోషల్ మీడియా అధ్యక్షుడు రమేశ్ ఉన్నారు.

నివాళి అర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే

పేదలకు ఇంటి స్థలాలివ్వాలి

కోహీర్, ఆగస్టు 3: సొంత ఇల్లు లేని పేదలకు ఇంటి స్థలాలను కేటాయించాలని సీపీఎం ఏరియా కమిటీ సభ్యుడు మహిపాల్ డిమాండ్ చేశారు. శనివారం జహీరాబాద్ పట్టణంలోని ఆర్యనగర్ కాలనీలో సీపీఎం ఆధ్వర్యంలో బస్తీ బాట నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇల్లు లేని వారికి స్థలం కేటాయించడంతోపాటు ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలను వెంటనే మంజూరు చేయాలని కోరారు.

ఎస్సీ వర్గీకరణపై హర్షం

కోహీర్, ఆగస్టు3: ఎస్సీ వర్గీకరణపై సుప్రీం కోర్టు తీర్పుపై కాంగ్రెస్ మాదిగ నాయకుల ఆధ్వర్యంలో శనివారం జహీరాబాద్ పట్టణంలోని మాజీ మంత్రి డాక్టర్ చంద్రశేఖర్ కార్యాలయంలో సంబురాలు నిర్వహించారు. ఈ సందర్భంగా తీర్పును స్వాగతిస్తూ పటాకులు కాల్చారు. అనంతరం మాజీ మంత్రి చంద్రశేఖర్‌కు మిఠాయిలు తినిపించారు. కార్యక్రమంలో రాంచందర్, జ్ఞానరత్నం, జైరాజ్, పద్మారావు, ముర్జల్, ప్రకాశం, రాజు, జాన్సన్, మధు, సత్యానంద్, సుభాశ్, లక్ష్మయ్య, శాంతకుమార్, మహేశ్ ఉన్నారు.

విద్యా వ్యవస్థను పటిష్టం చేయాలి

సిర్గాపూర్, ఆగస్టు 3: పాఠశాలల్లో విద్యా వ్యవస్థను పటిష్టం చేయాలని మండల నోడల్ ఆఫీసర్ నాగారం శ్రీనివాస్ అన్నారు. శనివారం సిర్గాపూర్ హైస్కూల్‌లో జరిగిన నేషనల్ అచీవ్‌మెంట్ సర్వే(నాస్) టీచర్ల ప్రత్యేక శిక్షణ ప్రక్రియను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 3, 6, 9వ తరగతి విద్యార్థులను నాస్ పరీక్షలకు సిద్ధం చేయాలని సూచించారు.

సీపీ ఆకస్మిక తనిఖీ

రామచంద్రాపురం, ఆగస్టు 3: తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని కొల్లూర్ పోలీస్‌స్టేషన్‌ను సైబరాబాద్ సీపీ అవినాశ్ మహంతి శనివారం తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించారు. కేసుల వివరాలను ఇన్‌స్పెక్టర్ రవీందర్‌ను అడిగి తెలుసుకున్నారు. పోలీస్‌స్టేషన్‌కు వచ్చే బాధితులతో ఫ్రెండ్లీగా వ్యవహరించాలని సూచించారు. నూతన చట్టాలపై పోలీసులు అవగాహన పెంచుకోవాలని సూచించారు. డీసీపీ డాక్టర్ వినీత్, ఏసీపీ నర్సింహారావు ఉన్నారు.

పాదయాత్ర పోస్టర్ ఆవిష్కరణ

పటాన్‌చెరు, ఆగస్టు 3: పటాన్‌చెరు పట్టణానికి చెందిన భక్త బృందం తిరుమలకు పాదయాత్ర చేయనున్నది. శనివారం పటాన్‌చెరు పట్టణంలో వేంకటేశ్వర స్వామి భక్త బృందం అధ్యక్షుడు సీసాల రాజు ఆధ్వర్యంలో తిరుమల పాదయాత్ర పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్వామి వారి దర్శనానికి 30మం దిమి 16 రోజుల పాటు పాదయాత్రగా తిరుమలకు వెళ్తున్నట్లు తెలిపారు. ఈ నెల 9న పట్టణంలోని మహంకాళి ఆలయంలో పూజలు చేసి పాదయాత్ర ప్రారంభిస్తామన్నారు. కార్యక్రమంలో భాస్కర్, కొండల్‌రెడ్డి, నాగేశ్, అంబయ్య, అశోక్, రాము, తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి విరాళం

బొల్లారం, ఆగస్టు 3: ఆలయాల అభివృద్ధికి సహకారం అందిస్తామని రాష్ట్ర కార్మిక నాయకుడు వరప్రసాద్ రెడ్డి అన్నారు. శనివారం బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని బీసీ కాలనీలో నూతనంగా నిర్మిస్తున్న రేణుకా ఎల్లమ్మ, పంచముఖ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠకు రూ.1.5 లక్షల విరాళాన్ని ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆలయాల అభివృద్ధికి వీవీ ఆర్ ఫౌండేషన్, మున్సిపల్ కౌన్సిలర్ చంద్రారెడ్డి తరపున అన్ని విధాల అండగా ఉంటామన్నారు. ఈ సందర్భంగా వరప్రసాద్‌రెడ్డి, యువత నాయకులు ప్రత్యూషాప్రవీణ్ రెడ్డి, కౌన్సిలర్ గోపాలమ్మ దంపతులను నిర్వాహకులు ఘనంగా సన్మానించారు.

రేపటి నుంచి 'స్వచ్ఛదనం - పచ్చదనం'

న్యాల్‌కల్: మాట్లాడుతున్న జడ్పీ సీఈవో, నియోజకవర్గ ప్రత్యేకాధికారి జానకీరెడ్డి

న్యాల్‌కల్, ఆగస్టు 3: మండలంలో స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాలను విజయవంతం చేయాలని జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి, జహీరాబాద్ నియోజకవర్గ ప్రత్యేకాధికారి జానకీరెడ్డి ఆదేశించారు. శనివారం మండల కేంద్రమైన న్యాల్‌కల్ ఎంపీడీవో కార్యాలయంలో మండల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బందితో సమావేశమయ్యారు. ఈ నెల 5వ తేదీ నుంచి 9 వరకు గ్రామాల వారీగా ప్రణాళికలు రూపొందించుకుని స్వచ్ఛత, పరిశుభ్రత, మొక్కల పెంపకం, ప్లాస్టిక్ నిషేదంపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. అనంతరం కార్యాలయ ఆవరణలో వన మహోత్సవంలో భాగంగా జడ్పీ సీఈవో మొక్కలు నాటారు. సమావేశంలో తహసీల్దార్ భూపాల్, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ సాబేర్‌హుస్సేన్, ఎంపీడీవో సురేశ్, ఈజీఎస్ ఏపీవో రంగారావు పాల్గొన్నారు.

కందిలో..

కంది, ఆగస్టు 3: గ్రామాల్లో సోమవారం నుంచి 9వ తేదీ వరకు నిర్వహించనున్న స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఎంపీడీఓ శ్రీనివాస్ కోరారు. శనివారం కంది ఎంపీడీఓ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. 5న స్వచ్ఛదనం-పచ్చదనం, 6న తాగునీరు, వర్షపునీటి సంరక్షణ, 7న మురికి కాల్వలు, నీరు నిలిచిన గుంతలను పూడ్చడం, 8న ఆరోగ్యం, వీధి కుక్కల బెడదపై దృష్టి, 9న ప్రభుత్వ సంస్థలు, బహిరంగ ప్రదేశాల శుభ్రత, వన మహోత్సవం కార్యక్రమాలు ఉంటాయని వివరించారు. కార్యక్రమంలో ఎంపీఓ మహేందర్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

విజయవంతం చేయాలి

రాయికోడ్, ఆగస్టు 3: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన 'స్వచ్ఛదనం-పచ్చదనం' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపీడీవో ఎంఎం షరీఫ్ కోరారు. శనివారం మండల కేంద్రమైన రాయికోడ్‌లోని ఐకేపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మండల, గ్రామ స్థాయి అధికారులతో సమావేశంలో ఎంపీవో అంజలీదేవి, ఉపాధిహామి మండల అధికారి రమేశ్ ఉన్నారు.

హత్నూరలో..

హత్నూర, ఆగస్టు 3: స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంపై శనివారం హత్నూర ఎంపీడీవో శంకర్ ఆధ్వర్యంలో కార్యాలయంలో పలు శాఖల సిబ్బందికి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంపీవో యూసుఫ్, ఏపీవో ప్రవీణ్‌కుమార్, ఆర్ఐ శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

స్వచ్ఛతపై అవగాహన

కోహీర్, ఆగస్టు 3: ప్రతిఒక్కరూ ఆరోగ్యంగా ఉండేందుకు గ్రామాలను ఆహ్లాదకరంగా తీర్చిదిద్దుకోవాలని ఎంపీడీవో భారతి అన్నారు. ఈ నెల ఐదో తేదీ నుంచి తొమ్మిదో తేదీ వరకు నిర్వహించే స్వచ్ఛదనం, పచ్చదనంపై కోహీర్ పట్టణంలోని ఎంపీపీ సమావేశ మందిరంలో శనివారం మండలంలోని ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులకు అవగాహన కల్పించారు. గ్రామాలను అందంగా తయారు చేయాలని సూచించారు. సమావేశంలో మండల పంచాయతీ అధికారి వినోద్‌కుమార్ పాల్గొన్నారు.

అభ్యాసన సామర్థ్యాలను పెంపొందించాలి

కంగ్టి పాఠశాలలో మధ్యహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న డీఈవో వెంకటేశ్వర్లు

కంగ్టి, అగస్టు 3ః విద్యార్థుల్లో అభ్యాసన సామర్థ్యాలను పొంపొందించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం కంగ్టి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన స్కూల్ కాంప్లెక్స్ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలన్నారు. అనంతరం మధ్యహ్న భోజనాన్ని పరిశీలించి మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం పెట్టాలన్నారు.

విద్యాభివృద్ధికి కృషి చేయాలి

నాగల్‌గిద్ద, అగస్టు 3: ఉపాధ్యాయులు విద్యాభివృద్ధికి కృషి చేయాలని డీఈఓ వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం మండలంలోని జిల్లా ప్రజా పరిషత్ పాఠశాలలో కొనసాగుతున్న ఉపాధ్యాయుల శిక్షణ కార్యక్రమాన్ని పరిశీలించారు. అనంతరం కస్తూర్బా పాఠశాల కోసం మండల కేంద్రంలోని అద్దె భవనాన్ని పరిశీలించారు. ప్రధానోపాధ్యాయుడు శంకర్, రవీందర్‌రావ్, హీరామన్ ఉన్నారు.

'ఖోడ్' కేజీబీవీ తనిఖీ

నారాయణఖేడ్, ఆగస్టు 3: నారాయణఖేడ్ కేజీబీవీ విద్యాలయాలన్ని శనివారం జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు ఆకస్మికంగా తనిఖీ చేశారు. అన్ని తరగతులను సందర్శించి విద్యార్థినుల అభ్యాసన సామర్థ్యాలను పరీక్షించారు. స్టాక్‌రూంను పరిశీలించి, ఇతర సదుపాయాలపై ఆరా తీశారు. ప్రత్యేకాధికారి జ్యోతి రాథోడ్, కల్హేర్ మండల విద్యాధికారి శంకర్ ఉన్నారు.

ఇష్టంతో చదువుకోవాలి

క్రీడా డ్రస్‌లను అందజేస్తున్న వైస్ చైర్మన్ రాములుగౌడ్, పక్కన సోమిరెడ్డి

రామచంద్రాపురం,ఆగస్టు 3: విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టంతో చదువుకోవాలని తెల్లాపూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ రాములుగౌడ్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు సోమిరెడ్డి అన్నారు. తెల్లాపూర్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఏక రూప క్రీడా డ్రెస్‌లను బీఆర్ఎస్ నాయకుడు సోమిరెడ్డి, స్కూల్ ప్రిన్సిపాల్ భాస్కర్ సంయుక్తంగా సొంత ఖర్చుతో విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు బాబ్జీ, నాగరాజు, శ్రీశైలం, పీఏసీఎస్ చైర్మన్ బుచ్చిరెడ్డి, నాయకులు దేవేందర్‌యాదవ్, నర్సింహులు, దేవేంద్రచారి, సత్యనారాయణ, బాలయ్య పాల్గొన్నారు.

సీపీఎస్‌ను రద్దు చేయాలి

కంది, ఆగస్టు 3: ఉద్యోగ, ఉపాధ్యాయులకు శాపంగా మారిన సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి ఓపీఎస్ విధానాన్ని అమలు చేయాలని టీపీటీఎఫ్ రాష్ట్ర నాయకులు సంజీవయ్య, సోమశేఖర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం కంది మండలంలోని పలు పాఠశాలలను సందర్శించి సభ్యత్వ నమోదు చేయించారు. ఆంధ్రప్రదేశ్ మాదిరిగా ఎంఈఓ-2 పోస్టులు మంజూరు చేయాలన్నారు. నాయకులు విజయభాస్కర్, జనార్దన్, సిద్దేశ్వర్, శ్రీధర్, సుదర్శన్‌గౌడ్, యాదగిరి, నర్సింలు పాల్గొన్నారు.

ముత్తంగి సిబ్బందిపై చర్యలు తీసుకోవాలి

పటాన్‌చెరు, ఆగస్టు 3: ముత్తంగి పంచాయితీ సిబ్బంది అక్రమ వసూళ్లతో ప్రజలను ఇబ్బంది పెడుతున్నారని, వారిపై చర్యలు తీసుకోవాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు నాగేశ్వర్‌రావు ఎంపీడీవోకు ఫిర్యాదు చేశారు. శనివారం పటాన్‌చెరు ఎంపీడీవో యాదగిరికి నాగేశ్వర్‌రావు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ముత్తంగి పంచాయితీలో ఎంపీడబ్ల్యూఎస్‌గా విధులు నిర్వహిస్తున్న ప్రభుకుమార్ విజేతకాలనీ, గాయత్రినగర్, డీఎన్‌కాలనీ-2, పార్థ ఎస్టేట్, ఇతర కాలనీల్లో ఎవరు ఇల్లు నిర్మిస్తున్నా వారికి సమస్యలు సృష్టిస్తున్నాడని, డబ్బులు డిమాండ్ చేస్తున్నాడని ఫిర్యాదులో పేర్కొన్నారు. పర్మిషన్ల విషయంలో వేలు, లక్షల్లో డిమాండ్ చేస్తుండడంతో సామాన్యులు ముత్తంగిలో ఇళ్లు నిర్మించడం కష్టతరమైందని ఆవేదన వ్యక్తం చేశారు. స్పందించిన ఎంపీడీవో ప్రభుకుమార్‌పై వచ్చిన ఫిర్యాదులపై విచారణ చేస్తామన్నారు. ఆరోపణలు రుజువైతే అతడిపై చర్యలు తీసుకుంటామన్నారు.

కాలుష్యం నుంచి ధరిమి చెరువును కాపాడండి

జిన్నారం, ఆగస్టు 3: రసాయన వ్యర్థాల నుంచి ఖాజీపల్లి ధరిమి చెరువును కాపాడాలని గ్రామస్తులు శనివారం ఆందోళన చేశారు. గడ్డపోతారం పారిశ్రామికవాడలోని అయ్యమ్మ చెరువు అలుగు, తూము కాల్వను తొలిగించడంతో రసాయనాలతో నిండిన నీళ్లు ఖాజీపల్లి శివారులోని ధరిమి చెరువులోకి వస్తున్నాయి. గుర్తించిన జేఏసీ నాయకులు, గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేశారు. పీసీ